## ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

### రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 5: అధ్యాపకులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి పిలుపునిచ్చారు. ఓయూ పరిధిలో ఇటీవల ప్రవేశపెట్టిన మూల్యాంకనంలో సంస్కరణలు, నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) అమలుపై ఠాగూర్ ఆడిటోరియంలో రెండు రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నారు. ఈ సదస్సు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ లింబాద్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా బోధనలో చాట్ జీపీటీ వంటి ఆధునిక అవకాశాలు సవాళ్లుగా మారాయని చెప్పారు. బాలికల విద్య సహా గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్‌లోనూ దేశ సగటును దాటి గణాంకాలు నమోదైందని వివరించారు. ఏ రంగంలోనైనా ఎప్పటికప్పుడు మార్పులు అనివార్యమని, నేటి అవసరాలకు అనుగుణంగా బోధన, అభ్యాసన పద్ధతులు మారాల్సిన అవసరాన్ని ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్ వివరించారు. ఉన్నత విద్యారంగంలో తీసుకురావాల్సిన మూల్యాంకన సంస్కరణలపై ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ ప్రొఫెసర్ ఎస్.చంద్రశేఖర్ తన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్లు, ప్రిన్సిపాళ్లు, డైరెక్టర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## నవంబర్ 19న గ్రాన్యూల్స్ గ్రీన్ కన్హా రన్




గ్రాన్యూల్స్ కన్హా రన్ వివరాలను వెల్లడిస్తున్న ప్రతినిధులు

కొండాపూర్, అక్టోబర్ 5: ఫిజికల్ ఫిట్‌నెస్, పర్యావరణ పరిరక్షణ బాధ్యతలను మిళితం చేసేలా గ్రాన్యూల్స్ కన్హా రన్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని జీహెచ్‌ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ అన్నారు. మాదాపూర్‌లోని ఓ హోటల్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై హార్ట్‌ఫుల్‌నెస్ ఇనిస్టిట్యూట్, గ్రాన్యూల్స్ ఇండియాలు నవంబర్ 19వ తేదీన నిర్వహిస్తున్న గ్రీన్ కన్హా రన్ రెండో ఎడిషన్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం, ఆయన మాట్లాడుతూ.. ఫిజికల్ ఫిట్‌నెస్‌తో పాటు పర్యావరణ బాధ్యతలపై అవగాహన కల్పించేలా రన్ నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రీన్ కన్హా రన్ రెండో ఎడిషన్‌లో నగర పరిధిలోని శాంతి వనంలో 6000ల మంది రన్నర్లు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి, గైడ్ ఆఫ్ హార్ట్‌ఫుల్‌నెస్, శ్రీరామ్ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ రెవ. దాజీ తదితరులు పాల్గొన్నారు.

## నాడీ వ్యవస్థపై సీసీఎంబీ అధ్యయనం

సిటీబ్యూరో, అక్టోబర్ 5(నమస్తే తెలంగాణ): మానవ జీవక్రియలను ప్రభావితం చేసే నాడీ వ్యవస్థపై సీసీఎంబీ పరిశోధకులు దృష్టి సారించారు. నరాల పని తీరు, ఉత్పన్నమయ్యే సమస్యలు, చికిత్స విధానాలు, డ్రగ్ ప్రభావాన్ని అంచనా వేయనున్నారు. ప్రధానంగా మానవ శరీర నిర్మాణంలో అతి సున్నితమైన వెన్నుపాము, న రాల మధ్య అనుసంధానం, ఇక్కడ తలెత్తే సమస్యల పరిష్కారానికి ఈ అధ్యయనం సాయపడుతుందని సీసీఎంబీ వెల్లడించింది. శరీరంలోని అన్ని భాగాలను నియంత్రించడంలో కీలకమైన నాడీ వ్యవస్థ చికిత్సలోనూ పరిశోధన ఫలితాలు సాయపడతాయని, ఎలుకలపై చేస్తున్న పరిశోధనలను బట్టి క్లినికల్ ట్రయల్స్ జరుగుతున్నట్లుగా తెలిపారు. ఇటీవలే సైంటిస్ట్ ఐశ్వర్య వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు.

## ఎర్లీ ఇంటర్వెన్షన్ పరీక్షా ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 5: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పీజీ డిప్లమా ఇన్ ఎర్లీ ఇంటర్వెన్షన్ పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు పరీక్షల విభాగం, కంట్రోలర్ ప్రొఫెసర్ రాములు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈ నెల 11వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.300 అపరాధ రుసుముతో 18వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

# టెక్నాలజీతో వరద తీవ్రతపై నిఘా

- అర్బన్ ఫ్లడ్ సమాచార వ్యవస్థను రూపొందించిన హైదరాబాద్ ఐఐటీ
- ఏఐ ద్వారా వరద తీవ్రతను ముందుగానే గుర్తించే అవకాశం
- అర్బన్ ఫ్లడ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే వీలుంది: ఐఐటీ పరిశోధకులు

సిటీబ్యూరో, అక్టోబర్ 5(నమస్తే తెలంగాణ): పట్టణ ప్రాంతాలలోని వరదలు నగరాలకు ప్రాణ సంకటంగా మారుతున్న తీరు వర్ణనాతీతం. ప్రకృతి ప్రకోపానికి పరిష్కారంగా ఐఐటీ హైదరాబాద్ వినూత్న టెక్నాలజీని డెవలప్ చేసింది. జియో మెట్రోలాజికల్ సమాచారాన్ని ఆధునాతన ఏఐ టెక్నాలజీ ద్వారా విశ్లేషించి, నగరంలో కురిసే వర్షం తీవ్రత, నీటి ప్రవాహం, వరద ముప్పు వంటి అంశాలను పక్కాగా అంచనా వేసే అర్బన్ ఫ్లడ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ సతీశ్ కుమార్ రేగొండ పరిశోధనా బృందం అభివృద్ధి చేసింది. దీని ద్వారా హైదరాబాద్ లాంటి నగరంలో ముంచెత్తుకు వచ్చే వరదలను గుర్తించే టెక్నాలజీ రూపొందించింది. మెటరాలజీ, హైడ్రాలజీతో పాటు బల్దియా యంత్రాంగాన్ని సమన్వయం చేస్తూ పూర్తి స్థాయి ఫ్లడ్ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చారు. దీని ద్వారా ఆయా ప్రాంతాల్లో నమోదయ్యే వర్షపాతం, వరద ప్రవాహం, ఇతర వర్షపాత నమోదు విధానాలను ఒకే వేదికపైకి తీసుకువస్తూ నగరవాసులను సులభంగా అప్రమత్తం చేసేందుకు యూఎఫ్ఐఎస్ విధానం తోడ్పడుతుందని పరిశోధనా బృందం పేర్కొంది.

### రేగొండ బృందం అధ్యయనం

ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన డా.సతీష్ కుమార్ రేగొండ పరిశోధన బృందం కొంత కాలంగా అర్బన్ ఫ్లడింగ్‌పై అధ్యయనం చేస్తోంది. నగరాన్ని ముంచెత్తే కుండపోత వానలను ముందుగానే గుర్తించే వీలుండగా, వీటన్నింటిని ఒకే వేదిక ద్వారా విశ్లేషించి వరద తీవ్రత, నమోదయ్యే వర్షపాతాన్ని పక్కాగా అంచనా వేసేందుకు అర్బన్ ఫ్లడింగ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌ను డెవలప్ చేశారు.

### బహుముఖ విశ్లేషణ

రెయిన్ ఫాల్ రన్ ఆఫ్ అనాలిసిస్ మోడలింగ్ అండ్ ఫోర్‌కాస్టింగ్ టూల్స్ ద్వారా వర్షపాతాన్ని పలు విధాలుగా ముందస్తుగానే గుర్తించే వీలుంది. బృందానికి చెందిన స్కాలర్ మహ్మద్ అజారుద్దీన్ క్లైమెటాలజికల్ అంశాలపై పరిశోధిస్తుండగా, ఫ్లడ్ అనుబంధ అప్లికేషన్ల రూపకల్పన చేయడంపై స్కాలర్ పద్మిని దృష్టి సారించి పరిశోధనలు చేస్తున్నారు. ఫ్లడ్ సమాచారంపై ప్రాచుర్యం కలిగించేందుకు సోషల్ మీడియా వేదికగా అలర్ట్ చేసేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. వర్షాన్ని, వరదలను ముందస్తుగా అంచనా వేసే అవకాశం ఉన్నదని పరిశోధకులు చెబుతున్నారు. అధునాతన టెక్నాలజీ సాయంతో పనిచేసే యూఎఫ్ఐఎస్ ద్వారా రెయిన్ ఫోర్‌కాస్టింగ్ (అంచనా) ఖచ్చితత్వంతో చేయడానికి అవకాశం ఉంటుందని ఐఐటీ హైదరాబాద్ పరిశోధన బృందం చెబుతోంది.

## రోహాంప్టన్‌లో పది వేల విదేశీయులకు విద్యాభ్యాసం



వర్సిటీ సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ గేలియమ్ రిచర్డ్స్ తదితరులు

సుల్తాన్ బజార్, అక్టోబర్ 5: లండన్ రోహాంప్టన్ యూనివర్సిటీలో 145 దేశాల నుంచి సుమారు పది వేల మంది విద్యను అభ్యసిస్తున్నారని, విద్యా ప్రతిభను నిరూపించుకునేందుకు చక్కని వేదికగా రోహాంప్టన్ నిలిచిందని వర్సిటీ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ గేలియమ్ రిచర్డ్స్ పేర్కొన్నారు. నగరంలో గురువారం నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడుతూ, ఇంగ్లాండ్‌లో ప్రతిభావంతులైన విద్యావంతుల కోసం ఉత్తమమైన అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ వర్సిటీలో 1800 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్‌లు ఉన్నారని అన్నారు.ఇంటర్నేషనల్ రిక్రూట్ హెడ్ మిస్టర్ నీల్ హడాక్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో శరవేగంగా అభివృద్ధి చెందిన యూనివర్సిటీ అని అన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల కోసం 85 కోర్సులు ఉన్నాయని, ఆరు అకాడమిక్ స్కూల్స్ ఉన్నాయని అన్నారు. అసోసియేట్ డైరెక్టర్ వేది మిస్త్రీ మాట్లాడుతూ ఉన్నత విద్యావకాశాలతో పాటు స్కాలర్‌షిప్పులు అందించే ఉత్తమ వర్సిటీగా లండన్ రోహాంప్టన్ పేర్గాంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాన్వి ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ మేనేజింగ్ డైరెక్టర్ రాజేష్ గోయల్, డైరెక్టర్ సంగీతా గోయల్, ఆక్స్‌ఫర్డ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ సర్వీసు డైరెక్టర్ మోహిత్ గంభీర్ తదితరులు పాల్గొన్నారు.

## నిస్సాన్ మాగ్నైట్‌పై ఆఫర్లే ఆఫర్లు..

జూబ్లీహిల్స్, అక్టోబర్ 5: దసరా నవరాత్రి ప్రత్యేక ఆఫర్‌లో భాగంగా నిస్సాన్ మాగ్నైట్ కారును కొనుగోలు చేసిన వారికి రూ.97 వేల వరకు డిస్కౌంట్ ఆఫర్‌ను అందిస్తున్నారు. నిస్సాన్ మాగ్నైట్ మాన్యువల్ (టర్బో, నాన్ టర్బో).. టర్బో సీటీవీలోని 3 వేరియంట్లలో ప్రారంభ ధర రూ.5.99 లక్షలుండగా ఆయా అమ్మకం ధరలపై ఆఫర్లను ప్రకటించారు. దీని ప్రకారం 6.99 శాతం అత్యల్ప వాహన వడ్డీరేటు.. కేవలం రూ.1585తో సులభమైన నెలవారీ వాయిదాతో పాటు ఐదేండ్ల మెయింటెనెన్స్ వారంటీ, అధిక ఎక్స్ఛేంజ్ బోనస్ అందిస్తున్నారు.ఆండ్రాయిడ్ ఆటో.. ఇంకా మరిన్ని ఫీచర్లతో అందిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. కారులో అల్లాయ్ వీల్స్, ఎల్ఈడీ స్కఫ్ ప్లేట్లు, యాంబియంట్ మూడ్ లైటింగ్ అందిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు టీఎఫ్‌టీ ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్, వీడీసీ ట్రాక్షన్ కంట్రోల్, బ్రేక్ అసిస్ట్, హిల్‌స్టార్ట్ అసిస్ట్, వంటి ఆధునిక సౌకర్యాలున్నట్లు వెల్లడించారు. ఈ కారును టెస్ట్ డ్రైవ్ చేసి ఐసీసీ వరల్డ్ కప్ టోర్నీ టికెట్లు ఉచితంగా పొందడానికి అద్భుతమైన ఈ ఆఫర్‌ను అందిపుచ్చుకోవాలని తెలిపారు. స్టాక్ ఉన్నంత వరకే ఈ ఆఫర్లు అందిస్తామని వెల్లడించారు. కస్టమర్లు నిస్సాన్ మాగ్నైట్ కారును బుక్ చేసుకున్న ఈ అద్భుత ఆఫర్లను అందుకోవాలని ప్రకటించారు.

केनरा बैंक
भारत सरकार का उपक्रम
కెనరా బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
सिंडिकेट Syndicate

రికవరీ సెక్షన్, ప్రాంతీయ కార్యాలయం–II,
హైదరాబాద్, ఫోన్: 040-23438734.
E-మెయిల్ id: recrohyd@canarabank.com

**ఇ–వేలం–అమ్మకం ప్రకటన**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.**

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు కెనరా బ్యాంక్ శాఖల యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకోబడినవి, దిగువ తెలిపిన విధంగా కెనరా బ్యాంక్‌కు బకాయిలు +దానిపై లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలను రాబట్టుకొనుటకు ''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే విధంగా'' విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు), సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

**ఇ-వేలం తేది & సమయం: 23-10-2023, ఉ॥ 11.30 గం. నుండి మ॥ 12.30 గం. మధ్య (అమ్మకం ముగిసే వరకు ప్రతిసారి 5 నిమిషాల కాలవ్యవధితో అపరిమిత పొడిగింపుతో) బయానా దాఖలుకు ఆఖరి తేది: 21-10-2023, సా॥ 5.00 గం.**

1 **హైదరాబాద్ అబిడ్ రోడ్ –II శాఖ: రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు మరియు చిరునామా: రుణగ్రహీత(లు): 1) శ్రీ P.K.సావిత్రి నాయర్, తండ్రి లేటు P.K.పద్మ నాభన్ నాయర్, 2) M.కోమలమ్మ (రుణగ్రహీత), భర్త లేటు P.K.పద్మనాభన్ నాయర్,** అందరి నివాసం: ఫ్లాట్ నం. 404, MJR క్లాసిక్ అపార్ట్‌మెంట్, మలక్‌పేట్ గంజ్ ఎదుట, మలక్‌పేట్, హైదరాబాద్–500036. **హామీదారు: శ్రీ రమేష్ చాంద్ జైన్ తండ్రి B.C.జైన్,** నివాసం: 3–3–461, కాచీగూడ దగ్గర, కుత్బీగూడ, హైదరాబాద్.
**మొత్తం బకాయిలు: రూ. 32,53,145.92 (ముప్పై రెండు లక్షల యాభై మూడు వేల నూట నలభై ఐదు రూపాయల తొంభై రెండు పైసలు మాత్రమే)** ప్లస్ దానిపై 02–02–2023 నుండి లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు.
**స్థిరాస్తి వివరాలు మరియు పూర్తి వివరణ:** తెలంగాణ రాష్ట్రం–500039, హైదరాబాద్, మలక్‌పేట్ వద్దగల మునిసిపల్ ఇంటి నం. 16–2–701/1 కలిగిన ఆవరణలో MJR క్లాసిక్‌గా పిలువబడే కాంప్లెక్స్‌లో 4వ అంతస్తులో నివాస ఫ్లాట్ నం. 404 మొత్తం. **నివాస ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ, **దక్షిణం:** ఖాళీ మరియు టాట్ లాట్, **తూర్పు:** ఖాళీ, **పడమర:** కారిడార్ & ఫ్లాట్ నం.403

**రిజర్వు ధర: రూ. 62,23,000/- బయానా: రూ.6,22,300/- బిడ్ గుణకాలు: రూ. 50,000/-**

రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని అధీకృత అధికారి, కెనరా బ్యాంక్ అబిడ్ రోడ్-II శాఖ, హైదరాబాద్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించవలెను లేదా కెనరా బ్యాంక్ అకౌంట్, అబిడ్ రోడ్-II శాఖ, హైదరాబాద్ A/c. No. 13029209272434 IFSC కోడ్: CNRB0013029 కు జమ అయ్యేల RTGS/NEFT/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా 21-10-2023, సా. 5.00 గం.కు లేదా ఆలోగా డిపాజిట్ చేయాలి.

అధీకృత అధికారి ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఆస్తిని 20-10-2023న ఉ.11.00 గం. మరియు మ.3.00 గం. మధ్య తనిఖీ చేసుకోవచ్చును.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన 'ఇ-వేలం' లింక్‌ను రిఫర్ చేయండి లేదా ఏదేని పని రోజున కార్యాలయ వేళల్లో సంప్రదించండి: మేనేజర్, శ్రీ M.మంగపతిరావు, సీనియర్ మేనేజర్, కెనరా బ్యాంక్ మేనేజర్, హైదరాబాద్ అబిడ్ రోడ్-II శాఖ, హైదరాబాద్. 040-23203379, 9440905023

* బ్యాంక్‌కు తెలిసినంత వరకు ఎలాంటి తాకట్టు రుణభారాలు లేవు.

తేది: 04/10/2023, ప్రదేశం: హైదరాబాద్ సం/– అధీకృత అధికారి, కెనరా బ్యాంక్.